కదనభేరితో బండికి ఓటమి భయం

- జనప్రభంజనాన్ని చూసి ఆయన గుండెల్లో దడ
- వినోద్ ప్రశ్నలకు జవాబు చెప్పలేక నోటికి ఏదొస్తే అది మాట్లాడుతున్నడు
- మెడికల్ కాలేజీకి అనుమతులెవరు ఇస్తారో తెలియని అజ్ఞాని
- పార్లమెంట్ ఎన్నికల్లో పోటీకి అనర్హుడు
- ఎంపీ సంజయ్‌పై బీఆర్ఎస్ నేతల ఫైర్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు పక్కన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, జడ్పీ చైర్పర్సన్ కనుమల్ల విజయ, మేయర్ వై సునీల్‌రావు

కార్పొరేషన్, మార్చి 14: బీఆర్ఎస్ కదనభేరి సభ సక్సెస్‌తో ఎంపీ బండి సంజయ్‌కి ఓటమి భయం పట్టుకున్నదని, జన ప్రభంజనాన్ని చూసి గుండెల్లో దడ మొదలైందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అర్హత బండి సంజయ్‌కి లేదని ఎద్దేవా చేశారు. సభలో వినోద్‌కుమార్ వేసిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఏదేదో మాట్లాడుతున్నాడని, బీఆర్ఎస్‌పై అవాకులు, చెవాకులు పేలుతున్నాడని దుయ్యబట్టారు. నగరంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో గురువారం ఆయన జడ్పీ చైర్పర్సన్ కనుమల్ల విజయ, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, మేయర్ యాదగిరి సునీల్‌రావుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. మెడికల్ కళాశాలకు అనుమతులెవరు ఇస్తారో కూడా తెలియని అజ్ఞాని సంజయ్ అని విమర్శించారు. మెడికల్ కళాశాలకు ఎంసీఐ పర్మిషన్ ఇస్తుందని, అందులో కేంద్రం చేసిందేమిటని ప్రశ్నించారు. కళాశాల కోసం ఒక్క రూపాయి అయినా తీసుకువచ్చావా..? అని ప్రశ్నించారు.

బండి అబద్ధాల పుట్ట : సుంకె

బండి సంజయ్ అబద్ధాల పుట్ట అని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ విమర్శించారు. ఈ ఎన్నికల్లో కనీసం డిపాజిట్ కూడా రాదని ఎద్దేవా చేశారు. ఇక నుంచి కేసీఆర్‌పై ఇష్టం వచ్చినట్లు విమర్శలు చేస్తే నాలుక చీరేస్తామని హెచ్చరించారు. కరీంనగర్ ఎంపీ అని చెప్పుకోవడానికి సిగ్గు అనిపించడం లేదా..? అని ప్రశ్నించారు. ఈ ఐదేండ్లలో పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఏం అభివృద్ధి చేశావో చెప్పాలని డిమాండ్ చేశారు. హిందుత్వం పేరిట ఓట్లు దండుకోవడం తప్ప కొండగట్టు, వేములవాడ ఆలయాలు, హిందువుల అభ్యున్నతికి ఆయన చేసిందేమి లేదని మండిపడ్డారు. అవినీతితో వేల కోట్లు సంపాదించడంతోనే సంజయ్‌ని రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తప్పించారని ఆరోపించారు.

సంజయ్ చేసిందేమి లేదు : జడ్పీ చైర్పర్సన్

సంజయ్ ఈ ఐదేండ్లలో చేసిందేమీ లేదని జడ్పీ చైర్పర్సన్ కనుమల్ల విజయ విమర్శించారు. ఇంటింటికీ రామాలయ ఫొటోలు పంచుతున్న సంజయ్, కరీంనగర్ జిల్లాలోని ఏకైక రామాలయం ఇల్లందకుంటకు ఎప్పుడైనా వచ్చావా..? ఏమైనా నిధులు ఇచ్చావా..? అని ప్రశ్నించారు. కరీంనగర్ ప్రజలు బండి సంజయ్‌ని నమ్మే పరిస్థితిలో లేరని, ఆయన ఓటమి ఎప్పుడో ఖాయమైపోయిందన్నారు.

నగరానికి నిధులెన్ని తెచ్చినవ్? : మేయర్

ఎంపీగా ఉన్న బండి సంజయ్ నగరానికి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలని మేయర్ యాదగిరి సునీల్‌రావు సవాల్ చేశారు. స్మార్ట్‌సిటీ సాధన, నిధులు మంజూరులో సంజయ్‌కి ఎలాంటి పాత్ర లేదని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు నగరపాలక సంస్థకు కేంద్రం నుంచి ఒక్క రూపాయి తెచ్చావా..? అని నిలదీశారు. వినోద్‌కుమార్ ఎంపీగా ఉన్నప్పుడు కేంద్రం నుంచి ₹70 కోట్లు, రాష్ట్రం నుంచి ₹69 కోట్లు మంజూరు చేయించడం వల్లే నగరంలో రోజూ మంచి నీటి సరఫరా జరుగుతున్నదని వివరించారు. అభివృద్ధి, ప్రజల సమస్యలను బండి ఏనాడో గాలికొదిలేశారని, ఎంత సేపు విమర్శలు చేయడానికే పరిమితమయ్యారని దుయ్యబట్టారు. ఆయన చేసిందేమీ లేదు కాబట్టే.. తాము అడిగి ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ప్రజల్ని పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో వినోద్‌కుమార్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్, నాయకులు దూలం సంపత్, చేతి చంద్రశేఖర్, రవి పాల్గొన్నారు.

నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దుతాం

- మేయర్ యాదగిరి సునీల్‌రావు
- స్వచ్ఛ ఆటోలు ప్రారంభం

స్వచ్ఛ ఆటోలను ప్రారంభిస్తున్న మేయర్ సునీల్‌రావు

కార్పొరేషన్, మార్చి 14: కరీంనగర్‌ను పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, ఇందుకోసం పారిశుధ్య పనుల నిర్వహణకు యంత్రాలను వినియోగిస్తున్నామని మేయర్ యాదగిరి సునీల్‌రావు తెలిపారు. కొత్తగా కొనుగోలు చేసిన స్వచ్ఛ ఆటోలను గురువారం ఆయన నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ప్రారంభించారు. అంతకు ముందు రేకుర్తిలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఆయా చోట్ల మేయర్ సునీల్‌రావు మాట్లాడుతూ, నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు పెద్ద ఎత్తున వాహనాలను వినియోగిస్తున్నామన్నారు. నగరంలో పారిశుధ్య పనుల కోసం 310 వాహనాలను వినియోగిస్తున్నామన్నారు. వీటితో పాటు నగరంలో ఇంటింటా చెత్త సేకరణకు స్వచ్ఛ ఆటోలను పెద్ద సంఖ్యలో తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. కార్మికులు, పాలకవర్గ సభ్యులు, అధికారులు కృషితోనే కేంద్రం చేపడుతున్న వివిధ పారిశుధ్య పోటీల్లో నగరపాలక సంస్థకు అవార్డులు వస్తున్నాయన్నారు. నగరంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రారంభించిన అభివృద్ధి పనులను వేసవిలోగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ పాలనలో నగరపాలక సంస్థకు పెద్ద ఎత్తున నిధులు రావడంతో నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. నగరంలో కొత్తగా ఏర్పాటు అవుతున్న కాలనీల్లో అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.200 కోట్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు సుధగోని మాధవీకృష్ణా గౌడ్, ఎదుర్ల రాజశేఖర్, చాడగొండ బుచ్చిరెడ్డి, యాదయ్య, రమణారావు, గందె మాధవి, గుగ్గిళ్ల జయశ్రీ పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాన్ని మెరుగుపర్చుకోవాలి

- ఎస్‌యూ వీసీ ప్రొఫెసర్ మల్లేశ్ సంకశాల
- అలరించిన 'శాతవాహన వికల్ప-2024'

వేదికపై అతిథులు

కమాన్‌చౌరస్తా, మార్చి 14: విద్యార్థులు నైపుణ్యాన్ని మెరుగుపర్చుంటే ఉద్యోగావకాశాలు లభిస్తాయని శాతవాహన యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ మల్లేశ్ సంకశాల పేర్కొన్నారు. నగరంలోని శాతవాహన విశ్వవిద్యాలయంలో కామర్స్ విభాగం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 'శాతవాహన వికల్ప-2024' కామర్స్ మీట్ అలరించింది. ముఖ్య అతిథిగా హాజరైన వీసీ మల్లేశ్ సంకశాల మాట్లాడుతూ, 1800 మంది డిగ్రీ, పీజీ విద్యార్థులు ఒకచోట వివిధ పోటీల్లో పాల్గొనడం, ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ వేదిక కావడం గొప్పవిషయమన్నారు. ఇలాంటి కార్యక్రమం చాలా ఉపయోగంగా ఉంటుందని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కామర్స్ విభాగం సిబ్బందికి అభినందనలు తెలిపారు. విశిష్ట అతిథిగా హాజరైన డాక్టర్ బీఎన్ రావు మాట్లాడుతూ, యువత సామాజిక బాధ్యత కలిగి ఉండాలని సూచించారు. తెలంగాణ కామర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆచార్య చెన్నప్ప మాట్లాడుతూ, కామర్స్ విద్యార్థులు అన్ని రంగాల్లో ఉపాధి పొందుతున్నారని, అలాగే మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. డాక్టర్ హరికాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ కామర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆచార్య రవికుమార్, ఎస్‌యూ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం వరప్రసాద్, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎన్వీ శ్రీరంగప్రసాద్, అధ్యాపకులు డాక్టర్ మనోహర్, డాక్టర్ తిరుపతి, నరేశ్, డాక్టర్ పరశురాములు, డాక్టర్ మనోజ్ కుమార్, డాక్టర్ కృష్ణకుమార్, బీ అనిల్, సందీప్, వేణుమాధవ్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

షుగర్, బీపీతోనే కిడ్నీ సమస్యలు

విద్యానగర్, మార్చి 14: దీర్ఘకాలికంగా షుగర్, బీపీతో బాధపడిన వారికి కిడ్నీ సమస్యలు తలెత్తుతున్నాయని మెడికవర్ దవాఖాన నెఫ్రాలజిస్టు డాక్టర్ రాంచందర్ తొర్రం తెలిపారు. వరల్డ్ కిడ్నీ డేను పురస్కరించుకొని గురువారం ఎస్సారార్ కళాశాల మైదానంలో మెడికవర్ దవాఖాన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్ టాక్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే షుగర్, బీపీ అదుపులో ఉంచుకోవాలన్నారు. వాకర్స్ కోసం హెల్త్ క్యాంపు నిర్వహించారు. మెడికవర్‌లో రూ.500కే అందిస్తున్న కంప్లీట్ కిడ్నీ ప్యాకెజ్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, సూపరింటెండెంట్ డాక్టర్ రవిమల్లారెడ్డి పాల్గొన్నారు.

'సీఐఎస్ఎఎఫ్' బలగాల కవాతు

మానకొండూర్, మార్చి 14: మానకొండూర్‌లో సీఐఎస్ఎఫ్ బలగాలు గురువారం సాయంత్రం స్థానిక ఠాణా సిబ్బందితో కలిసి కవాతు నిర్వహించారు. మానకొండూర్ చెరువు కట్ట నుంచి గడిమహాల్, మార్కెట్ ఏరియా, తూర్పు దర్వాజ, పల్లిమీద చౌరస్తా వరకు కవాతు కొనసాగింది. ప్రజలకు భద్రతపై భరోసానిచ్చేందుకే మార్చ్‌ఫాస్ట్ నిర్వహించామని సీఐ రాజ్‌కుమార్ తెలిపారు. ఏఎస్ఐ భాస్కరాచారి ఉన్నారు.

సైదాపూర్, మార్చ్ 14: సైదాపూర్‌లో కేంద్ర పోలీసు బలగాలు కవాతు నిర్వహించాయి. హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్, సీఐ పులి వెంకట్, ఎస్ఐ ఆరోగ్యం ఉన్నారు.

ఎస్‌హెచ్‌జీ మహిళలకు యూనిఫామ్ కుట్టే బాధ్యతలు

కలెక్టరేట్, మార్చి 14: స్వయం సహాయక సంఘాల మహిళలకు పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ కుట్టే బాధ్యతలు అప్పగించేందుకు గ్రామీణాభివృద్ధి శాఖ నిర్ణయించింది. వారికి ఉపాధి కల్పించడంతో పాటు నిర్దేశించిన గడువులోగా విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ చేసే చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ మేరకు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా ఉత్తర్వులు కూడా విడుదల చేసినట్లు తెలుస్తోంది. ఎస్‌హెచ్‌జీల్లో కుట్టు పని వచ్చే మహిళలను ఎంపిక చేసి, జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల యూనిఫామ్‌కు అవసరమయ్యే వస్త్రాన్ని కూడా అప్పగించాలని ఆదేశించినట్లు సంబంధితాధికారులు తెలుపుతున్నారు. ఇందుకు అవసరమయ్యే వస్త్రాన్ని గతంలో మాదిరి టెస్కో సంస్థ ద్వారా కొనుగోలు చేసి, చేనేత కార్మికులకు కూడా ఉపాధి కల్పించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. జిల్లాలో 3 వేల మందికి పైగా మహిళలకు కుట్టుపని వస్తుందని, వీరందరికీ సమీపంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు యూనిఫామ్ కుట్టే పని అప్పగించనున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది.

గ్రామాధ్యక్షుడిగా మల్లేశం

గంగాధర, మార్చి 14: బీఆర్ఎస్ గట్టు భూత్కూర్ గ్రామాధ్యక్షుడిగా గ్రామానికి చెందిన బొడ్డు మల్లేశంను మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నియమించారు. మండలంలోని మధురానగర్‌లో గురువారం మల్లేశంకు నియామక పత్రం అందజేశారు. కాగా, తన నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే రవిశంకర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, మాజీ సర్పంచ్ కంకణాల విజేందర్‌రెడ్డికి మల్లేశం కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



మల్లేశంకు నియామక పత్రాన్ని ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

ఉత్తమ ఫలితాలు సాధించాలి

గంగాధర, మార్చి 14: పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల విద్యాధికారి అంబంటి వేణుకుమార్ సూచించారు. ఉప్పరమల్యాల ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గురువారం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంఈవోను ఉపాధ్యాయులు సన్మానించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శివకేశవాలయ జాతర

చొప్పదండి, మార్చి 14: మండల కేంద్రంలోని శివకేశవాలయ జాతర గురువారం వైభవంగా నిర్వహించారు. జాతర మహోత్సవానికి చొప్పదండి, రామడుగు, కరీంనగర్, జూలపల్లి, ఎలిగేడు, ధర్మారం మండలాల నుంచి సుమారు 10వేల మంది భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. శివకేశవస్వాములకు మున్సిపల్ చైర్పర్సన్ గుర్రం నీరజ, వైస్ చైర్పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి-సాంబయ్య, కౌన్సిలర్లు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదపండితుల సమక్షంలో నిర్వహించిన దిష్టికుంభం పూజలో పాల్గొన్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా జాతర నిర్వహణ కమిటీ, వివేకానంద యూత్‌క్లబ్, అర్చక కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. సీఐ ప్రకాశ్ గౌడ్, ఎస్ఐ ఉపేంద్రాచారీ బందోబస్తు నిర్వహించారు.

ఘనంగా 'పై' డే

శంకరపట్నం, మార్చి 14: మండలంలోని మొలంగూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం 'పై' డేను ఘనంగా నిర్వహించారు. ఇక్కడ ఇన్‌చార్జి హెచ్ఎం శ్రీనివాస్‌రావు దేశ్‌ముఖ్, గణిత ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, గీతా రాణి, బాబు, శ్రీనివాస్ ఉన్నారు.

క్రీడాకారుల ఎంపిక

కొత్తపల్లి, మార్చి 14: జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఉమ్మడి జిల్లాకు చెందిన ముగ్గురు క్రీడాకారులు ఎంపికైనట్లు హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్‌రావు, బసరవేణి లక్ష్మణ్ పేర్కొన్నారు. క్రీడాకారులు సంపూర్ణ, పూజిత, యోగేశ్వరిని హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రతినిధులు ఆనంద్, రమణారావు, ప్రభాకర్, వెంకటేశ్, క్రీడా సంఘాల ప్రతినిధులు అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★KNR సుభాష్‌నగర్‌లోని పుల్లెల హాస్పిటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (డిగ్రీ & కంప్యూటర్ నాలెడ్జ్), ఫార్మాసిస్ట్, డిఫార్మసీ/బీఫార్మసీ, నర్సింగ్ స్టాఫ్ (ANM/GNM) కావలెను. స్వయంగా సంప్రదించగలరు.
NTK-317415

CHANGE OF NAME

★I, SYED MISBHA UDDIN, R/o. 7-3-29, Kashmeergadda, Karimnagar, TS, have Changed My Name as SYED MISBAH UDDIN, S/o. Syed Moizuddin.
NT-328406

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన నమస్తే తెలంగాణ
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
లైన్ ఎక్స్‌ట్రా లైనుకు 50/- మాత్రమే
3+1 ఫ్రీ ఆఫర్
ప్రకటనల కొరకు...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

కలెక్టరేట్/తిమ్మాపూర్/కరీంనగర్ రూరల్, మార్చి 14: నగరంలోని కార్ఖానగడ్డలో గల రెండు అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్, కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అంగన్‌వాడీ టీచర్లు అనిత, రమ, నయూమున్నీసా బేగం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నిర్మల, శ్రీలత, వీవో మమత, అంగన్‌వాడీ టీచర్లు గీత, మణేమ్మ, రజిత, భూలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో సర్పంచులే కీలకం

గంగాధర, మార్చి 14: గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని మాజీ సర్పంచ్ మేచినేని నవీన్‌రావు పేర్కొన్నారు. కురిక్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం మాజీ సర్పంచ్‌కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. 'మన ఊరు-మన బడి'లో భాగంగా పాఠశాలలో వసతులు కల్పించిన మాజీ సర్పంచ్ నవీన్‌రావును సన్మానించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిరి ధాన్యాల వినిమోగంపై అవగాహన

గంగాధర, మార్చి 14: మండల కేంద్రంలో సిరి ధాన్యాల వినియోగంపై గురువారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి ఉపాధిహామీ కూలీలకు అవగాహన కల్పించారు. అనంతరం మహిళా కూలీలకు రాగి జావ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం తిరుమల, పంచాయతీ కార్యదర్శి సాయిలు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

ట్యాంక్ బండ్‌పై విగ్రహాలను ఏర్పాటు చేయాలి

తెలంగాణచౌక్, మార్చి 14: తెలంగాణ సాయుధ పోరాట యోధులు బద్ధం ఎల్లారెడ్డి, రావి నారాయణ రెడ్డి, అనభేరి ప్రభాకర్ విగ్రహాలను హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం అనభేరి ప్రభాకర్ వర్ధంతిని పురస్కరించుకొని నగరంలోని మార్కెట్ రోడ్ గల ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి సురేందర్‌రెడ్డి, నాయకులు కొయ్యడ సృజన్‌కుమార్, అశోక్, అనభేరి కూతురు విప్లవ కుమారి, రాజు, బుచ్చన్న పాల్గొన్నారు.

సీఎంను కలిసిన వైశ్య సంఘం నేతలు

జమ్మికుంట, మార్చి14: సీఎం రేవంత్‌రెడ్డిని జమ్మికుంటకు చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు, వాసవి క్లబ్ అధ్యక్షుడు లెంకలపెల్లి శరత్ కుమార్ గురువారం హైదరాబాద్‌లో కలిశారు. వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎంకు పుష్పగుచ్ఛమిచ్చి, శాలువా కప్పి సత్కరించారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటును స్వాగతిస్తున్నాం

హుజూరాబాద్‌టౌన్, మార్చి14: ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం నేతలు పేర్కొన్నారు. బుధవారం హుజురాబాద్ సిటీ సెంటర్‌లో విలేకరులతో మాట్లాడారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు సంతోషకరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు పోరెడ్డి శాంతన్‌రెడ్డి, సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, పీ కిషన్‌రెడ్డి, కంకనాల సరోజన, జనార్దన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, కొండాల్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, రామస్వరంరెడ్డి, సమ్మిరెడ్డి, రాజిరెడ్డి, కోమల్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, రాజిరెడ్డి, నిరంజన్‌రెడ్డి, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ

కమాన్‌చౌరస్తా, మార్చి 14: సుచిర్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన సర్ సీవీ రామన్ యంగ్ జీనియస్ గణిత ఒలింపియాడ్‌లో నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అవార్డులను కైవసం చేసుకున్నారు. ప్రేమ్ సాయి రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్, ఎండీ రేయాన్ అహ్మద్ రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంక్ సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు రితేష్ మెహతా పేర్కొన్నారు. విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. డైరెక్టర్లు రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, రాకేశ్, వీయూఎం ప్రసాద్, వినోద్ రావు, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, సమన్వయకర్త రాము, గైడ్ టీచర్ లక్ష్యాద్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్తపల్లి, మార్చి 14: ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్లోగన్స్ రైటింగ్ పోటీల్లో స్థానిక మెహర్‌నగర్ వింధ్యావ్యాలీ ఉన్నత పాఠశాల విద్యార్థి సాయిచంద్ ప్రతిభ చూపి ప్రథమ స్థానంలో నిలిచాడు. కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో సాయిచంద్‌కు ఎంపీ బండి సంజయ్‌కుమార్, కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్‌రావు బహుమతితో పాటు రూ. 2000 నగదు అందించి అభినందించారు. అలాగే, సాయిచంద్‌ను వింధ్యావ్యాలీ పాఠశాల చైర్మన్ రామవరం లక్ష్మీప్రకాశ్‌రావు, వైస్ చైర్మన్ ఆర్ పృథ్వీరావు, ప్రిన్సిపాల్ ప్రశాంత్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

నిరంతరం శ్రమించి లక్ష్యాన్ని సాధించాలి

మానకొండూర్, మార్చి 14: విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో నిరంతరం శ్రమించి లక్ష్యాలను సాధించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆకాంక్షించారు. గురువారం మానకొండూర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల వార్షికోత్సవానికి ఆయన హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆటాపాటలు ఆకట్టుకున్నాయి. ఇక్కడ టీచర్స్ ఎమ్మెల్సీ రఘోత్తమ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఎంఈవో మధుసూదనాచారి, ఎంపీడీవో నర్సయ్య, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మానకొండూర్: జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీ రఘోత్తమ్‌రెడ్డి

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

శంకరపట్నం, మార్చి 14: తిమ్మాపూర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పది మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఇక్కడ టీపీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బసవయ్య ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కేశవపట్నం గ్రామానికి చెందిన గాజుల శ్రీనివాస్ కుమారుడు నందన్ డెంగ్యూతో మరణించాడు. బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే సత్యనారాయణ పరామర్శించారు. మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

విద్యార్థులకు అభినందన

కమాన్‌చౌరస్తా, మార్చి 14: జిల్లా కేంద్రంలోని రత్నం గ్లోబల్ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ చూపగా జిల్లా విద్యాశాఖాధికారి సీహెచ్ వీఎస్ జనార్దన్ రావు అభినందించారు. ఎంఈవో మధుసూదనాచారి, కేవీ రావు, పాఠశాల చైర్మన్ రత్నయ్య, ప్రవీణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గంగాధర, మార్చి 14: వరంగల్ జిల్లా పైడిమడుగులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జూనియర్ హ్యాండ్ బాల్ పోటీల్లో గంగాధర వివేకానంద పాఠశాల విద్యార్థి గౌతం జిల్లా జట్టు తరపున ప్రతిభ చూపి సిల్వర్ మెడల్ సాధించినట్లు హ్యాండ్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వీర్ల వెంకటేశ్వర్‌రావు, కార్యదర్శి బసరవేణి లక్ష్మణ్ తెలిపారు. కాగా, గురువారం గౌతంను పాఠశాల కరస్పాండెంట్ పర్రెం లక్